మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 14 డిసెంబరు 2024 పేజీలు 8

## విద్యార్థుల ఆహార భద్రత పై
# ప్రత్యేక దృష్టి సారించాలి
### - రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**మక్తల్ మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఆహార భద్రతపై అధికారులు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలని, భోజన నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఫుడ్ కమిషన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, రంగినేని శారద, ఎం భారతి, బి జ్యోతి నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలంలోని గుడిగండ్ల, జక్లేర్, మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అలాగే వంటగది, వంటకు నియోగించే బియ్యంతో పాటు నిత్యావసర సరుకులైన ఉప్పు, పప్పు, నూనె, అల్లం, పసుపు ను పరిశీలించారు. నిత్యావసర సరుకు లు నాణ్యమైనవి ఉండాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. గుడిగండ్ల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసిన కమిషన్ బృందం కూరగాయలు కర్రీ ఇంకాస్త మెరుగ్గా, రుచికరంగా ఉండాలని సూచించారు. పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థులను వారు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం కమిషన్ బృందం జక్లేర్ జెడ్పి ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. అక్కడి కూరగాయలు, పప్పులో పోపు గింజలు లేకపోవడంపై కమిషన్ బృందం అసహనం వ్యక్తం చేశారు. తమకు మధ్యాహ్న భోజనంలో గిట్టుబాటు కావడం లేదని కమిషన్ బృందం సభ్యులకు వంట ఏజెన్సీ నిర్వాహకులు చెప్పడంతో గిట్టు బాటు కాకపోతే ఏజెన్సీ నుంచి తప్పుకోవాలని సభ్యులు సున్నితంగా హెచ్చరించారు. గిట్టు బాటు కాకుండా 20 సంవత్సరాల నుంచి ఎలా వంట చేస్తున్నారని నిర్వాహకులను నిలదీశారు. మెస్ కమిటీ పిల్లల కంటే ముందు ఉపాధ్యాయులే భోజనాన్ని కృషి చూడాలని, అంతా బాగుందని ధ్రువీకరించిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని బృందం సభ్యులు ఆదేశించారు. నారాయణపేటలో ఇటీవల అన్నంలో పురుగులు వస్తే ఆ అన్నం ను పారబోసి మళ్లీ తాజాగా వంట చేసి వడ్డించిన విషయాన్ని ఈ సందర్భంగా కమిషన్ బృందం గుర్తు చేశారు. పాఠశాలలో తప్పనిసరిగా కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే, భోజనం బాగా లేకపోతే కాగితంలో రాసి ఫిర్యాదుల పెట్టెలో వేస్తారని, నేరుగా ఉపాధ్యాయులకు తమ సమస్యలను తెలిపేందు కు విద్యార్థులు భయ పడే ఆస్కారం ఉందన్నారు. కంప్లేట్ బాక్స్‌లో వచ్చిన ఫిర్యాదులను పాఠశాల హెచ్ఎం చూడవద్దని, ఎంఈఓ, ఆ పై స్థాయి అధికారులు చూస్తారని వారు తెలిపారు. గురుకుల పాఠశాలలో శుక్రవారం మెనూ ప్రకారం గుడ్డు వడ్డించాలని కానీ గుడ్డు ఎందుకు ఇవ్వడంలేదని ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. గుడ్లను సరఫరా చేసే ఏజెన్సీ సభ్యులు వారం రోజులుగా తమకు గిట్టు బాటు కావడం లేదని గుడ్లను సరఫరా చేయడం లేదని ప్రిన్సిపల్ తెలపడంతో స్పందించిన కమిషన్ సభ్యులు వెంటనే గురుకుల పాఠశాలల ఉన్నతాధికారులకు చెప్పి సమస్యను వెంటనే పరిష్కరించి పాఠశాలకు గుడ్ల సరఫరాను ప్రారంభింపజేయాలని ఆర్డీవో రామ్‌చందర్‌ను ఆదేశించారు. తర్వాత ఎల్లమ్మ కుంటలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీచేసి అక్కడ గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి తెలుసుకు న్నారు. ఎట్టి పరిస్థితుల్లో గర్భిణీలకు ఆహారాన్ని ఇంటికి పంపించవద్దని, తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో నే గర్భిణీలు భోజనం చేసి వెళ్లేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు. కేంద్రంలో ఒకరిద్దరు పిల్లల బరువును పరిశీలించారు. గత నెలలో వచ్చిన బరువు కంటే ప్రస్తుతం వచ్చిన బరువు తక్కువ ఉండడం పై కార్యకర్తను నిలదీశారు. పిల్లల బరువు పెరిగేలా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. కేంద్రానికి పాలు గుడ్లు







మిగతా 2లో

## ప్రజా సంక్షేమమే
# ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం
### - ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 181 మంది రైతులకు పైపులు, స్ప్రింక్లర్ల ను ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా కల్వకుర్తి, వెల్దండ మండలాలకు చెందిన 78 మంది లబ్ధిదా రులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు, మున్సిపల్ చైర్మన్ సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, తహసిల్దార్ ఇబ్రహీం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, వెల్దండ మండల అధ్యక్షులు మోతీలాల్ నాయక్, వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, సంతు యాదవ్, జమ్ముల శ్రీకాంత్, దున్న సురేష్, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు ఉన్నారు.

## నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలి
### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి
### - ఘనంగా విద్య వైజ్ఞానిక ముగింపు వేడుకలు



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఫాతిమా విద్యాలయంలో జరుగుతున్న విద్యా వైజ్ఞానిక ముగింపు ఉత్సవాలకు మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లోని నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేటు పాఠశాలలో సౌకర్యాలు ఉంటాయని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల్ని ప్రోత్సహిస్తారని సమస్య అంత ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉందని ఎమ్మెల్యే అన్నారు. నిరుపేద తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో ప్రభుత్వ ప్రభుత్వ బడులకు విద్యార్థులను పంపిస్తారని ఉపాధ్యాయులదే బాధ్యత తీసుకొని సమాజానికి జాతి రత్నాలను అందించాలని పిలుపునిచ్చారు. సైన్స్ ప్రయోగశాలల ఏర్పాటు కోసం అవసరమైన నిధులు విడుదల చేయించేందుకు అసెంబ్లీలో ప్రస్తావిస్తానని అన్నారు. విద్యా వ్యవస్థపై పెట్టే పెట్టుబడి వృధా కాదని ఉపాధ్యాయుల నుండి సమాజం కూడా ఎంతో ఆశిస్తుందని అన్నారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాలలకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే జ్ఞాపికలను సర్టిఫికెట్లను అందజేశారు. ముగింపు ఉత్సవాలకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి మున్సిపల్ కమిషనర్ సీఎం ఓ బాలు యాదవ్ ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు విద్యాశాఖ పర్యవేక్షకులు శంభు ప్రసాద్ వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి
### - జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ వినియోగం, సర్వే నిర్వహణపై పి.పి.టి ప్రెజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 1,46,832 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 5,663 దరఖాస్తుల సర్వే పూర్తి చేశామని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీకి 500 మంది దరఖాస్తుదారులకు ఒకరు చొప్పున సర్వేయర్ ను, నాలుగురు సర్వేయర్ల కు ఒక సూపర్వైజర్ ను నియమించడం జరిగిందన్నారు. మండలానికి సంబంధించి సర్వే పర్యవేక్షించడానికి ఎంపీడీవోను నోడల్ అధికారిగా నియమించామని వివరించారు. ప్రతిరోజూ 30 దరఖాస్తులు అధికారులు పూర్తి చేయాలని, సర్వేయర్ ప్రతిరోజూ చేసిన దరఖాస్తుల సంఖ్యను గ్రామపంచాయతీ స్థాయిలో నివేదించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను ఎంపీడీవో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. సర్వే దరఖాస్తులపై ఏవైనా సందేహాలు ఉంటే, సమాచారాన్ని సేవ్ చేసి, ఆ సందేహాలు పూర్తిగా పరిష్కరించిన తర్వాత మాత్రమే దరఖాస్తును యాప్‌లో అప్ లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సందేహాలు నివృత్తి చేసేందుకు మండల, జిల్లా స్థాయిలో గ్రీవెన్స్ సెంటర్లు ఏర్పాటు చేసి, టోల్‌ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని అన్నారు. సర్వే కోసం భూమి యాజమాన్య పత్రం అత్యంత ముఖ్యమైనదని, సొంత ఇంటి స్థలం ఉండి, ఉంటే దానికి సంబంధించిన ధృవపత్రాలు, అవి లేని పక్షంలో ఇంటి పన్ను రసీదులు, తెల్ల రేషన్ కార్డ్ వివరాలను పరిశీలించాలన్నారు. లబ్ధిదారుడితో పాటు ఇంటి పైకప్పు, స్థలానికి సంబంధించిన చిత్రాలను యాప్ లో సక్రమంగా అప్లోడ్ చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందు బాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు.నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు సమన్వయంతో సర్వే పనులను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, డి.పి.ఓ శ్యామ్ సుందర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

సరఫరా చేసే ఏజెన్సీ గురించి తెలుసుకున్నారు. చివరగా కమిషన్ బృందం మక్తల్ గంజి రోడ్‌లోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్‌ను, దుకాణంలో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. అంతోదయ కార్డులు ఎన్ని ఉన్నాయని డీలర్ ను అడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణం బయట స్టాక్ వివరాలతో పాటు రెవిన్యూ అధికారుల ఫోన్ నంబర్లను రాసి బోర్డు పెట్టాలన్నారు. రేషన్ బియ్యం పక్క దారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజల నుంచి రేషన్ బియ్యాన్ని కొనే దళారుల పై కూడా దృష్టి పెట్టి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## పందులలో క్లాసికల్ స్వైన్ ఫీవర్ వ్యాధి నిరోధక టీకాలు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** పందుల లో క్లాసికల్ స్వైన్ ఫీవర్ (%జూఖీ%) వ్యాధి నిరోధక టీకాలను ఎర్రవల్లి గ్రామంలో జిల్లా పశువు సమర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు 114 జీవాలకు వేయటం జరిగింది. ఈ వ్యాధి బారిన పడిన పందులలో అధిక జ్వరం (105- 106 %ఖీ%). ఉండి, కళ్ళు ఎరుపు రంగులో మారి, విరోచనాలు చర్మం పై ఎర్రని చారలు, నాడీ సంబంధిత లక్షణాలు కనిపిస్తాయని డాక్టర్ తెలిపారు .ఈ వ్యాధి 'పెసి' వైరస్ అనే సూక్ష్మ జీవి వల్ల సంభవించునని అధిక మరణాల రేటు వుండి, పందుల పెంపక దారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అని తెలిపారు .కాబట్టి ఈ వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు వేయించి, జీవాలను కాపాడుకోవాలి. అని యజమానులకు సూచించారు. పందుల పెంపకదారులతో మాట్లాడి ప్రతి ఒక్కరు ఈ %జూఖీ% టీకాలు వేయించు కోవాలని కోరారు. వారిని ప్రోత్సాహించేందుకు ఎన్ఎల్ఎం పథకం ద్వారా పందులకు రుణాలు మంజూరి అందుబాటు లో వున్నదని, ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పశువైద్యులు డా. వినయ్, ఈ .డా. భువనేశ్వరి, పశువైద్య సిబ్బంది మాసుమన్న, ప్రభాకర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం : ఏ.డి.ఈ.ఎన్.గోవింద్

**అలంపూర్ మేజర్‌న్యూస్:** ఐజ ఏడిఈ ఎన్ గోవిందు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వినియోగదారులు ఒక ప్రకటనలో తెలుపుతూ అయిజ సబ్ -డివిజన్ విద్యుత్ శాఖ పరిధిలో వినియోగదారులకు విద్యుత్ వినియోగదారులందరికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో భాగంగా 14.12.2024 శనివారం ఉదయం 11 నుండి 1 గంటల వరకు 33 కెవి ఐజ పాత బస్టాండ్‌లోని ఎస్ఎస్, ఉప్పల ఎస్ఎస్, బి.స్విచ పనిలో భాగంగా ఉప్పల,జడ్డొడ్డి గ్రామాలకు విద్యుత్తు అంతరాయం.ఉంటుందని తెలియజేశారు. కావున వినియోగదారుల అందరూ సహకరించగలరని కోరారు. విద్యుత్ వినియోగదారులు అందరు సహకరించాలని ఆయన తెలిపారు.

## బి నెగటివ్ బ్లడ్ దొరకక ఆగిపోయిన ఆపరేషన్ : అందించిన యువశక్తి ఫౌండేషన్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గోకరమ్మ అనారోగ్యంతో వనపర్తి జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ అడ్మిట్ అవ్వడం జరిగింది. ఆమెకు బ్లడ్ చాలా తక్కువ ఉండడంతో ఆమె ప్రాణాలకు ప్రమాదము వెంటనే అరుదుగా దొరికే బీ నెగటివ్ ఎక్కించాలని డాక్టర్స్ నిర్ణయించడంతో రెండు రోజుల నుంచి ఉమ్మడి పాలమూరు జిల్లాలోబ్లడ్ బ్యాంకులలో బ్లడ్ దొరకక చివరికి కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్ ని ఆశ్రయించడంతో వెంటనే స్పందించి సాటి మనిషి ప్రాణాలను ఎలాగైనా కాపాడాలని రక్తదాత కురుమూర్తితో అరుదుగా దొరికే బి నెగటివ్ ఇప్పించడం జరిగింది. కురుమూర్తికి యువశక్తి ఫౌండేషన్ తరపున, కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్, ఫౌండేషన్ సభ్యులు ల్యాబ్ ఇన్చార్జ్ మాధవి పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మనపాడు మండల పరిధిలోని పెద్ద కోతులపాడు గ్రామానికి చెందిన భోగి వెంకటేశ్వర్లు పై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు నమోదు అయిందని మానవపాడు ఎస్ఐ చంద్రకాంత్ తెలిపారు . ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ,ఐజ కు చెందిన రాజేష్ తన భార్య స్వగ్రామమైన చిన్న పోతులపాడు గ్రామానికి వచ్చాడన్నారు. ద్విచక్ర వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి రాజేష్ కాలకృత్యాల కు వెళ్ళగా పెద్ద పోతులపాడు గ్రామానికి చెందిన బోయ వెంకటేశ్వర్లు రోడ్డుకు అడ్డంగా ఉన్న బండి తీయమని కులం పేరుతో దూషించడంతో పాటు రాడ్ తో దాడి చేయడం వల్ల రాజేష్ కుడి కాలుకు తీవ్ర గాయాలయ్యాయని ఈ ఘటనపై బాధితుడు మానవపాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా బోయ వెంకటేశ్వర్లు పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చంద్రకాంత్ తెలిపారు.

# మల్దకల్ జాతర బందోబస్తు ఏర్పాటును పరిశీలించిన ఎస్పీ





**అలంపూర్ మేజర్ న్యూస్ :** మల్దకల్ శ్రీ శ్రీ శ్రీ స్వయంభు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి) జాతర బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీ .టి .శ్రీనివాస రావు ఐపీఎస్ పరిశీలించారు. నేటి నుండి ఆదిశిల క్షేత్రం అయిన శ్రీ శ్రీ శ్రీ స్వయంభు లక్ష్మి వేంకటేశ్వర స్వామి (మల్దకల్ తిమ్మప్ప స్వామి) జాతర ఉత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా అందుకు సంబంధించిన జాతర బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ మల్దకల్‌ను సందర్శించి పరిశీలించారు. అందులో భాగంగా జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన బందోబస్తు స్కీం ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. భక్తుల వాహనాల కోసం ఐజ రోడ్డు, గద్వాల్ రోడ్డు, ఎల్కూర్ రోడ్డు, మధ్యల బండ రోడ్డు లో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించడం జరిగింది. అక్కడ ఇంకా ఏర్పాటు చేయాల్సిన వాటి గురించి తగు సూచనలు పోలీసులకు చేశారు. ఎస్పి మాట్లాడుతూ జాతరకు సంబందించి భక్తులకు ఏలాంటి సమస్య లు తలెత్తకుండా ప్రణాళిక తో బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ , 5 రోజుల పాటు రెండు షిఫ్ట్ లు గా ఏర్పాటు చేసిన బందోబస్తు లో ఎవరికి కేటాయించిన ప్రదేశాలలో వారు జాగ్రత్తగా ఉంటూ విధులు నిర్వహించాలని , షిఫ్ట్ టైం పూర్తి అయ్యే వరకు కేటాయించిన ప్రదేశాలలో ఉంటూ భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఎక్కువ సంఖ్యలో భక్తులు, చిన్నారులు వస్తుంటారు అని వారికి గైడ్ చేస్తూ క్యూలైన్‌లలో పంపి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. గద్వాల్ సీ.ఐ .టి శ్రీను, శాంతి నగర్ సీ.ఐ .టాటా బాబు, ఎస్సై నందికర్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్.పిల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- సీఐటీయూ జిల్లా అధ్య క్షులు వెంకట్రామిరెడ్డి - సిఐటియు నారాయణపేట్ జిల్లా ప్రధాన కార్యదర్శిబాల్ రామ్**

**- సౌభాగ్య ఆర్పి మెప్మా ఆర్పి యూనియన్ జిల్లా అధ్యక్షులు**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆర్పీ (రిసోర్స్ పర్సన్స్) లకు జరుగుతున్న అన్యాయం పట్ల, వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు గురించి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తారని అక్కసుతో శుక్రవారం రోజు ఉదయం తెల్లవారుజామున నుండి తెలంగాణ మొత్తం తదితర మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న (మెప్మా రిసోర్స్ పర్సన్స్) ఆర్పీ లను పోలీసులు వారి ఇండ్లలోకి చొరబడి అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని సిఐటియు వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో సుమారు 6000 మంది ఆర్పీలుగా కొనసాగుతున్నారని, వీరు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను మున్సిపాలిటీల్లో ఉన్న ఎస్.ఎస్.జి, ఎస్ఎల్ఎఫ్, టివిఎఫ్ లకు బుక్ కీపింగ్, మహిళలకు బ్యాంకు రుణాలు, స్త్రీ నిధి నుండి రుణాలు ఇప్పించడం, ఆ రుణాలను సకాలంలో చెల్లించేలా చూడడం, మహిళల అభివృద్ధికి మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ విధి వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి లోన్స్ ఇప్పించి తిరిగి సక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా వారికి అవగాహన కల్పిస్తున్నారని, అనాథ పిల్లల సర్వే, బతుకమ్మ చీరల పంపిణీ లాంటి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని ఇన్ని పనులు చేస్తున్నప్పటికిని ఏ ప్రభుత్వాలు కూడా వీరిని గుర్తించకపోగా కేవలం రూ. 6000/- ల రూపాయలు మాత్రమే వేతనం ఇస్తూ వీరి పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనుక తెలంగాణ ఈ రాష్ట్రంలో అమలవుతున్న జీవో నెంబర్ 60 ప్రకారం ఆర్పీలకు కూడా కనీస వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి ఆర్పీలకు 10 రూ,, లక్షల సాధారణ భీమా సౌకర్యం కల్పించాలని ప్రతి నెల రెగ్యులర్ గా వి ఎల్ ఆర్ నుండి కాకుండా ప్రభుత్వమే వారి వ్యక్తిగత ఖాతాల ద్వారా వేతనం చెల్లించాలని, ఒకే రకమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు. గుర్తింపు కార్డులు. 10 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు జి సుజాత. లక్ష్మి, రఘుబాయి, గౌసియా, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడిలో పూర్తయిన 14వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ

**- సిబ్బంది నుండి లక్ష ముప్పే వేల రూపాయల రికవరీ కి ఆదేశాలు**




**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో కొనసాగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో పర్యటించి నిధుల ఖర్చుపై క్షేత్రస్థాయి నివేదికలు తయారు చేశారు. ఇట్టి నివేదికలను గురువారం పెద్దమందడి మండల పరిషత్ కార్యాలయం దగ్గర మండల స్థాయి సామాజిక తనిఖీ సభను అధికారులు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఒక్కో గ్రామపంచాయతీ వారిగా చేపట్టిన పనులు ఖర్చు చేసిన నిధులపై చర్చించారు.. ఉపాధి హామీ లో పనిచేసే సిబ్బంది అక్రమాలకు పాల్పడడంతో వారి నుండి లక్ష 30 వేల రూపాయలను రికవరీ చేసేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. గురువారం ఉదయం ప్రారంభమైన ఈ సమావేశం రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది.. జరిగింది. 1-4-2023 నుండి 31-03-2024 వరకు గత ఆర్థిక సంవత్సరం మండలంలోని 22 గ్రామాలలో మొత్తం 485 పనులు చేయడం జరిగింది ఎందుకుగాను కూలీలకు ఖర్చు 4,32,03,914 రూపాయలు మరియు మెటీరియల్ ఖర్చు 28,01,348 రూపాయలు ఖర్చు చేయడం జరిగింది ఎందుకుగాను సామాజిక తనిఖీ బృందం వారు గ్రామాలలో తనిఖీ నిర్వహించి తేదీ 12-12-2024 మండల కేంద్రంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉమాదేవి ప్రిసైడింగ్ ఆఫీసర్ గా హాజరు కావడం జరిగిందిమరియు అడిషనల్ డి ఆర్ డి ఓ నాగేందర్ అంబర్స్ మెన్ సత్యనారాయణ రెడ్డి అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ రహీం , ఎంపీ ఓ పుష్ప క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్, పంచాయతీ రాజ్ ఏ ఈ రాజేష్ కుమార్ ఏపీ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు కూలీలు ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ సామాజిక సంఖ్యలో మొత్తం 1,30,000 రూపాయలు సిబ్బంది నుండి ఫైను మరియు రికవరికి ఆదేశించి ఉన్నారు.

# పాలమూరు విశ్వవిద్యాలయం వాలివాల్ పురుషుల జట్టు పయనం



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఈనెల 16 నుండి 22వ తేదీ వరకు కేరళలో జరిగే సౌత్ జోన్ వాలీబాల్ పురుషుల ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనుటకు శనివారం పాలమూరు విశ్వవిద్యాలయ వాలీబాల్ పుష్యుల జట్టు బయలుదేరింది ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్టర్ ప్రొఫెసర్ బి చెన్నప్ప పాల్గొని క్రీడాకారులను ట్రాక్ సూట్స్ క్రీడా దోస్తులు క్రీడాకారులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణను పాటిస్తూ తనలో ఉన్న నాయకులను కనబరిచి సౌత్ జోన్ జాతీయస్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఓఎస్డీ. డా. మధుసూధన్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజ్ కుమార్, పాలమూరు విశ్వవిద్యాలయ వ్యామ ఉపాధ్యాయుడు డా. వై శ్రీనివాస్, వాలీబాల్ సంఘం సభ్యులు చెన్న వీరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు సూచేతన్ రెడ్డి, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోన రాజశేఖర్ నీ సన్మానించినా పెద్దపల్లి జిల్లా సుల్తాన్ బాద్ మండల అధ్యక్షులు.తిరుపతి



**దేవరకద్ర మేజర్ న్యూస్:** సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఏ కులసాయి తిరుపతి .మరియు కమిటీ సభ్యులు కలిసి మ్యాదరి సంఘం రాష్ట్ర నాయకులు కోన రాజశేఖర్. పెద్దపల్లి వెళ్లడం తో ఆ గ్రామ అధ్యక్షులు సభ్యులు కలిసి సాధారంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అని వరు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మదిరె రవీందర్ .పట్టణ మండల ప్రధాన కార్యదర్శి ఏ కుల సదయ్య.కోశాధికారి పిల్లి లక్ష్మణ్ . వాసం సమ్మయ్య, ఏకుల పైడి రాజు.మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన పుర చైర్మన్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పురపాలక సంఘం ఆధ్వర్యంలో వివిధ వార్డుల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శుక్రవారం పురచైర్మన్ సత్యం పరిశీలించారు. అదేవిధంగా 19వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల నుండి జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను అవార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ తో కలిసి పరిశీలించారు, పనులు త్వరితగతిన నాణ్యతగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు, ఆయన వెంట అసిస్టెంట్ ఇంజనీర్ షబ్బీర్ అహ్మద్, సాదిక్, మల్లేష్, సుభాన్, భాస్కర్ ఉన్నారు.

## నేడు జడ్చర్లలో టీఎస్‌యుటిఎఫ్ జిల్లా మహాసభలు

**పాలమూరు మేజర్‌న్యూస్:** నేడు జడ్చర్ల పట్టణంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలు జరగనున్నాయి.స్థానిక ఎంపీ డీఓ మీటింగ్ హాల్లో ఉదయం 9:30 గంటలకు మహాసభలు ప్రారంభం కానున్నాయి.జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.భారత రాజ్యాంగం- విద్య-సవాళ్లు అంశంపై జరిగే విద్యా సదస్సుకు నిర్వహిస్తున్నామని ముఖ్య వక్తగా ప్రముఖ విశ్లేషకులు మీరియం వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖ ధికారి ప్రవీణ్ కుమార్ హాజరు కానున్నారు.టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే. జంగయ్య ఎం రాజశేఖర్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం రెండు గంటల నుండి జరిగే ప్రతినిధుల సభలో జిల్లా నూతన కమిటీ ఎన్నుకోనున్నారు.

## పాదయాత్ర యోధుడు పిల్లి సుధాకర్‌కు ఘన సన్మానం



**పాలమూరు మేజర్ న్యూస్:** జాతీయ మాలమహానాడు ఆద్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర నేత, పాదయాత్ర యోధుడు పిల్లి సుధాకర్‌ను గురువారం హైదరాబాద్ లో ఘనంగా సన్మానం చేశారు. జాతీయ మాలమహానాడు రాష్ట్ర కో -ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి పాల్గొని మాట్లాడారు. జాతి ఐక్యత కోసం సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని, ప్రాణాలు సైతం పణంగా పెట్టి 1000 కి. మీ మహా పాదయాత్ర చేయడం గొప్ప విషయం అన్నారు. పాదయాత్ర మనువాదుల గుండెల్లో గుబులు పుట్టించిందన్నారు. ఇక నైనా దళితుల ఐక్యతను దెబ్బ తీయాలనే దుర్మార్గమైన నిర్ణయాలు మానుకోవాలని సూచించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి భైరి రమేష్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ద్రోణ దత్తకు ఘన సన్మానం




**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి బాస్కెట్ బాల్ క్రీడాకారుడు ద్రోణ దత్తకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఛత్తీస్గడ్ రాష్ట్రంలో నిర్వహించిన 68వ జాతీయ స్థాయి అండర్ 17 బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్న ద్రోణా దత్తకు శుక్రవారం తక్షశిల పాఠశాలలో మెమొంటో శాలువాతో ఏజి ఎం భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మనోహర్ ఆయనను సన్మానించారు. జాతీయస్థాయి పోటీలలో మరిన్ని శిఖరాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులను గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాన్ షాప్‌లో దొంగతనం




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఉన్న పాన్ డబ్బాను నిన్న రాత్రి ఎవరో ఎవరో గుర్తుతెలియని దొంగలు పాన్ షాప్ వేసిన చిలుక తాళం పగలగొట్టి పాన్ షాప్ లో ఉన్నటువంటి సిగరెట్ పెట్టాలను సిగరెట్ లైటర్స్ ను దొంగలించినారు కొంత నగదు కూడా పోయినది వాటి యొక్క విలువ అందాదు 25వేలు పాన్ షాప్ యజమాని వంగ రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఎస్సై బి నరేష్ తెలిపినారు.

# రైతులను మరింత చైతన్య పరిచేలా వ్యవసాయ అధికారులు పనిచేయాలి

- పాలమూరు అభివృద్ధికి లక్ష కోట్లు ఖర్చు - పశు సంపదను పెంపొందించాలి
- దేశంలోనే మొట్టమొదటి పాలిటెక్నిక్ కళాశాల పాలెంలో ఉండటం గర్వకారణం
- పాలెం వ్యవసాయ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకలలో రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** వ్యవసాయం పై ఆధారపడి జీవించే రైతులను మరింత చైతన్య పరిచే వ్యవసాయంలో అధిక లాభాలు సాధించే విధంగా వ్యవసాయ అధికారులు రైతులకు చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి కోరారు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం డైమండ్ జూబ్లీ వేడుకలలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన డైమండ్ జూబ్లీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలలో ఏర్పాటుచేసి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో డైమండ్ జూబ్లీ వేడుకలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో 60 సంవత్సరాల క్రితం 1964లో ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు ఆ ప్రకారంగా 1965లో ఆనాడు ఉన్నటువంటి లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్ జై కిసాన్ అనేటటువంటి నినాదంతో లాల్ బహుదూర్ శాస్త్రి రాజేంద్రనగర్ కొచ్చి ఈ కళాశాలను ప్రారంభోత్సవం చేయడం జరిగిందని గుర్తు చేశారు ఆనాటి నుండి నేటి వరకు అంచలంచలుగా కళాశాల అభివృద్ధి జరుగుతూ ఎందరో మహానుభావులను తీర్చిదిద్దిన ఘన చరిత్ర పాలెం కళాశాలకు దక్కిందని పేర్కొన్నారు పది సంవత్సరాల క్రితమే వైయస్ రాజశేఖర్ రెడ్డి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రారంభించారని గుర్తు చేశారు మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాలమూరు జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించి రాబోయే నాలుగు సంవత్సరాలలో లక్ష కోట్ల రూపాయలు మహబూబ్నగర్ జిల్లా అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు దేశంలోనే మొట్టమొదటి పాలిటెక్నిక్ కళాశాల పాలెంలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు రైతులు వ్యవసాయ సాగు తో పాటు చిరుధాన్యాలు పప్పు దినుసులు అంటే లాభసాటి వ్యవసాయం పైన ఆధారపడాలని పశుసంపదను పెంపొందించాలని పేర్కొన్నారు అంతకుముందు జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటుచేసిన వివిధ రకాల వ్యవసాయ వంగడాలు పనిముట్లు ఎంతో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు రైతులు పండించే పంటలలో యూరియా డీఏపీలు వాడకం తగ్గించాలని అన్నారు అనంతరం కళాశాల విద్యార్థులు వివిధ రకాల ఆటల పోటీలలో వ్యాసరచన పోటీలలో పాల్గొని విజయం సాధించినటువంటి విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం పరిశీలించారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పాత పాలమూరు ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కలెక్టర్ తో పాటు గృహ నిర్మాణ డి. ఈ .విజయ్ కుమార్ , సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలి : ఎంపీడీవో ఆంజనేయులు



**లింగాల, మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇళ్ల సర్వే యాప్ ద్వారా అర్హులను గుర్తించాలని ఎంపీడీవో ఆంజనేయులు సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ లింగాల మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను అధికారులు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తూ తప్పులను ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వే లింగాలలోని మొదటి వార్డులో గ్రామ కార్యదర్శి వీరాస్వామి చేపట్టారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు సమర్పించిన వారి ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటిదగ్గర స్వతహాగా లబ్ధిదారుల సమాచారాన్ని సేకరించి ఫోటో దింపి యాప్ లో అప్లోడ్ గ్రామ కార్యదర్శి వీరస్వామి చేశారు. లింగాలలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు క్షేత్రస్థాయిలో ఇందిర మ్మ కమిటీ పరిశీలిస్తూ మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని గ్రామ కార్యదర్శి వీరస్వామి తెలిపారు. అర్హులైన వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు,ప్రస్తుతం ఉంటున్న ఇల్లు యొక్క ధృవపత్రం, ప్రస్తుతం కట్టుకోవాల్సిన ప్లాటు యొక్క ధ్రువపత్రాలతో ఇళ్ల వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు, ఇందిరమ్మ, పూజారి వెంకటయ్య, బుడ్డయ్య ,శివ ప్రసాద్,చంద్రకళ, కాంగ్రెస్ నాయకులు కొండమోని సత్యం ముదిరాజ్, తరుణ్, బాలరాజు, పండరీనాథ్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, నందిని తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఫార్మసీ రిటైల్ స్టోర్‌లలో ఉపాధీ అవకాశాలు

**ధరూర్ మేజర్ న్యూస్ :** ధరూర్ మరియు పరిసర ప్రాంతాలలోని అపోలో ఫార్మసీ స్టోర్లలో పని చేయుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ యం.ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ఈనెల 17వ తేదీన ధరూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు మొత్తం 40 ఖాళీలు ఉన్నట్లు ఆమె తెలిపారు. ఫార్మసిస్ట్ గా పని చేయుటకు డి/బి/యం -ఫార్మసీ తో పాటు పి సి ఐ సర్టిఫికెట్ మరియు 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన పురుష %డ% మహిళా అభ్యర్థులు అర్హులని నెలసరి జీతం రూ. 18300- 25000 సీటీసీ పీఎం ం ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్ గా పని చేయుటకు ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీతో పాటు రెండు సంవత్సరాల మెడికల్ స్టోర్ అనుభవం మరియు 20 - 35 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. వీరికి జీతం రూ.14600 - 20000/- సీటీసీ పీఎం ం ప్రయోజనాలు ఉంటాయన్నారు. అలాగే అప్రెంటిస్ కొరకు ఎస్ఎస్సి / ఇంటర్ /డిగ్రీ, ఫ్రెషర్స్ అర్హత కలిగి వయస్సు 19 - 26 సం.పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని జీతం రూ.11000/- ఉంటుందని తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారు విద్యకు సంబంధించిన జిరాక్స్ కాపీలు, అనుభవం సర్టిఫికెట్, 5 ఫోటోలు తీసుకొని ఈనెల 17న మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ధరూర్ నందు ఉదయం 11గం. కు ఇంటర్వ్యూ ఉంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఇతర వివరములకు 7207917714, 998996788, 9177962210 నెంబర్లను సంప్రదించవలెనని ఆమె కోరారు.

## కన్నుల పండుగగా మహా పడిపూజ కార్యక్రమం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శుక్రవారం మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అయ్యప్ప నామస్మరణ చేస్తూ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప మహా వైభవ, పడిపూజ సహస్ర నామార్చన, లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వామియేశరణమయ్యప్పజి హరిహరవాసనే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వాములు శరణు ఘోషతో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప నామ స్మరణతో నల్లమల కొండల్లో భాగమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రం మార్మ్ రోగింది. ఈ కార్యక్రమంలో బీర%శీ% మాధవరెడ్డి చైర్మన్, ఈ ఓ శ్రీ ఉమామహేశ్వర దేవస్థానమరియు పాలకమండలి సభ్యులు ఆలయ సిబ్బంది అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## తపోవన్ హైస్కూల్లో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలంలోని డోకూరు సమీపంలో గల తపోవన్ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులచే తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రములకు సంబంధించి వివిధ అంశాల పట్ల ప్రతిభాపాటవాలను విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనను పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీడ్ కోఆర్డినేటర్ శుభశ్రీ మరియు పాఠశాల ప్రిన్సిపల్ వర్కుటి నిరంజన్ రెడ్డి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య నర్సింహులు, అమీర్, అమర్నాథ్, అనురాధ, ఉమ, అపర్ణ, సబీహా, పావని, కల్యాణి, స్వప్న, శిరీష, భార్గవి, గౌతమి, కరిష్మా, రీతు, కనీస్, స్వర్ణలత, మౌనిక పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడలు



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి సీఎం కప్2024 క్రీడల పోటీలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ కోడిగంటి అన్నపూర్ణ తదితరులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మండలంలోని యువతి, యువకులకు కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్, తహసీల్దార్ శ్రీనివాసులు ,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ భీమ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్షన్ రెడ్డి, నాయకులు నాగులపల్లి నరేందర్, బెజ్జు రాములు, హరికుమార్, తుడుం శ్రీనివాస్, ఇద్రిస్, బాలేష్, మాస్టర్ శ్రీనివాస్, హాజీ, ఆనంద్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ళు



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిరుపేదలకే అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం కోస్గి మండలం ముక్తిపహాడ్ గ్రామ పంచాయతీ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సర్వే గురించి గ్రామస్తులకు అవగాహనా కల్పించారు. అదే విధంగా సర్వే జరిగే విధానం పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని మండల ఎంపిడిఓ శ్రీధర్ వివరించారు. కార్యక్రమంలో కోస్గి మున్సిపల్ కౌన్సిలర్ ఇద్రిస్, కోస్గి కాంగ్రెస్ నాయకులు అన్న కిష్టప్ప, నాగులపల్లి నరేందర్, మాజీ జెడ్పిటిసి ప్రకాష్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు అవుటి మల్లేశం, మాజీ సర్పంచ్ రుక్మప్ప, కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి, వేణు గోపాల్, కుమ్మరి రాములు, నర్సప్ప, కుమ్మరి బాలకిష్టయ్య, బెల్లం వెంకటయ్య పాల్గొన్నారు.

# తపాలా శాఖ పథకాలతో అనేక లాభాలు..

### - వనపర్తి డివిజన్ పర్యవేక్షణ అధికారి భూమన్న - ప్రతిభ కనభర్చిన సిబ్బందికి ఘనంగా సత్కారం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తపాలా శాఖలో ప్రజలకు ఉపయోగపడే పథకాలు ఎన్నో ఉన్నాయని వాటిని ఉపయోగించుకొని తమ కుటుంబానికి ఆర్థిక భరోసాను అందించాలని సూచించారు, మండల కేంద్రం తపాలా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన బీపీఎంల సమావేశంలో పాల్గొని మాట్లాడారు, చిన్న మొత్తాల పొదుపుతో తమ కుటుంబాలకు ఎంతో ఆర్థిక భరోసాను అందించే విధంగా పోస్టల్ రికరింగ్ డిపాజిట్లు బాలికల కోసం సుకన్య సమృద్ధి పథకం పీపీఎఫ్ సీనియర్ సిటిజన్ సేవింగ్ ఖాతా తదితర పథకాలతో పాటు గ్రామీణ తపాలా జీవిత బీమా పథకం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు వీటితోపాటు ప్రమాద బీమా పథకాలు కూడా ప్రస్తుతం తబలా శాఖలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు కేవలం ఏడాదికి 520 రూపాయలతో 10 లక్షల ప్రమాద బీమా పొందవచ్చని అదేవిధంగా కేవలం 2200 కు 15 లక్షల ఆరోగ్య బీమా పాలసీ కూడా అందుబాటులో ఉందని ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ పథకాల పట్ల అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచనలు చేశారు అనంతరం నేటి వరకు వనపర్తి డివిజన్ పరిధిలో తపాలా జీవిత బీమా పాలసీలు ప్రీమియం అత్యధికంగా చేసిన గౌరెడ్డిపల్లి బిపిఎం జిలకర శంకరయ్య ను తెల్కపల్లి సబ్ ఆఫీసు పరిధి లో అత్యధికంగా సేవింగ్ ఖాతాలను చేర్పించిన రాకుండా బిపిఎం ఇందిరను తపాలా సూప రెంటెండెంట్ భూమన్న నాగర్ కర్నూల్ సబ్ డివిజనల్ అధికారి సృజన నాయక్ వారిని ఘనంగా సన్మానించి అభినందించారు కార్యక్రమంలో ఎం ఓ లు మహమూద్ ఖాన్ జగన్ సబ్ పోస్ట్ మాస్టర్ ప్రవీణ్ కుమార్ తపాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి చూపి.. ప్రజల వలసలను ఆపండి - బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ వచ్చి 10 ఏళ్ళు పూర్తి అయిన రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా యువత బతుకుల్లో మార్పులు రావట్లేదు అని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని డికె. బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని ఆశతో ఉన్న వారికి నిరాశే మిగిలిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పుడు యువతకు ఉపాధి కొరకు సిఎంఈవై స్కీం, బిసి, ఎస్సి, మైనారిటీ, కార్పొరేషన్ క్రింద లోన్ లు ఇచ్చేవి వాటితో ఉపాది ఏర్పాటు చేసుకొని వాళ్ళ కాళ్ళ మీద నిలబడే వారు.. ప్రతి వ్యక్తి ఆత్మ గౌరవం తో ధైర్యంగా బ్రతికేవారు అని తెలిపారు. రాష్ట్రం బాగుండాలని ఆలోచన చేసేవారు యువత మీద దృష్టి పెట్టాలన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం ఎన్నో కొత్త కొత్త స్కీం లు పెట్టి యువతకు ఉపాధి కల్పిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ ను పరిపుష్టిగా వుండేటట్టు చేస్తున్నారన్నారు. విశ్వకర్మ యోజన క్రింద రూ.1 లక్ష, స్ట్రీట్ వెండర్ పేరిట రూ.10 వేల నుండి రూ.50 వేల వరకు వడ్డీ లేని రుణం, ముద్ర లోన్ పేరిట రూ.50 వేల నుండి రూ.20 లక్షల వరకు, నేషనల్ లైవ్ మిషన్ పేరిట రూ.1 కోటి వరకు రుణం, స్టాటప్ ఇండియా, పేరిట, స్టాండప్ ఇండియా పేరిట అద్భుతాలు సృష్టించి మేకిన్ ఇండియా అంటూ ప్రపంచ వ్యాప్తంగా భారత దేశం నుంచి ఎగుమతి చేసి కొత్త తరానికి ఆదర్శ%శీ%గా యువతను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అన్ని కార్పొరేషన్ ల ద్వారా లోన్ లు ఇప్పించి యువతను ప్రోత్సహించాలని జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి డిమాండ్ చేశారు. ఊరు ఊరికి మద్యం షాప్ లు కాదు రావాల్సింది.. గ్రామగ్రామాన యువతను ప్రోత్సహించి వారిలో నైపుణ్యాలను వెలికితీసి ప్రతి ఒక్కరిని ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేసి దేశానికి ఆదర్శంగా వుండేటట్టు తెలంగాణ ను తీర్చిదిద్దాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటె , జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, కెకె రెడ్డి, అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగెర శివారెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు దేవదాసు,ఐటీ సెల్ కో కన్వీనర్ చిత్తారి కిరణ్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఢిల్లీ వాలాకృష్ణ, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, ఉన్నారు.

# జిల్లా ఆసుపత్రి ఆరోగ్యాన్ని జిల్లా కలెక్టర్ చికిత్స చెయ్యాలి

### - జిల్లా ఆస్పత్రిలో సిటి స్కాన్ లేకపోవడం విచారకరం

### - మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో నూతన వైద్య కళాశాల ఏర్పడి స్థానిక ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆస్పత్రి స్థాయి పెరిగినప్పటికీ, దానికి వుండాల్సిన రోగాలు అలాగే వుండిపోయాని, వాటికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చికిత్స చెయ్యాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు పూర్తిగా డాక్టర్ల పోస్టులు భర్తీ కానప్పటికీ, సీటి స్కాన్ లేకపోవడం విచారకరం మాత్రమే కాకుండా, డ్యూటీ డాక్టర్లు ఉన్న అవకాశాలతో రోగులకు చికిత్స చేయడం మరచి కేవలం రెఫర్లు చేయడం మాత్రమే నేర్చుకుంటున్నారని దానివల్ల జిల్లా ఆస్పత్రి ఇంకా ఏరియా ఆసుపత్రిక అన్న తక్కువ స్థాయిలోనే వైద్య సేవలు అందిస్తున్నాయని చెప్పడానికి వెనుకడం లేదు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తో పాటు సంబంధిత ఉన్నతాధికార వైద్యులు మరియు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నారాయణపేట ఆసుపత్రికి ప్రత్యేక చికిత్స చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నిధులతో వైద్య పరికరాలు వైద్య అవకాశాలు అవసరాలు కోసం నిధులు ఎన్ని వెచ్చించినప్పటికీ చిత్తశుద్ధి లేని డాక్టర్లతో రోగులు మరింత రోగాల పాలవుతూ చికిత్స సమయంలో ప్రమాదాల పాలవుతున్నారు. కొన్ని సంఘటనలు అయితే రోగుల ప్రాణాలకే ప్రమాదాలను తెచ్చి పెట్టిన విధంగా మన చికిత్స విధానాలు ఉన్నాయి మరియు డాక్టర్లు కేవలం ఎమర్జెన్సీ కేసులను రిఫర్ చేయడమే కాకుండా రాత్రిపూట సేవలకు అందుబాటులో లేని పరిస్థితులు కల్పించారు దానివల్ల రోగులు ప్రైవేటు ఆసుపత్రులకు పోయి ఒళ్ళు గుల్ల చేసుకుంటున్నారు. ఈ విషయాలపై స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిస్థితులను చక్కదిద్దాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

### - అమరచింత దుంపాయి కుంటలో లబ్ధిదారులకు న్యాయం చేయాలి - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకంలో తక్షణమే ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలోని దుంపాయి కుంటలో గుడిసివాసులతో సమావేశమై సాగర్ మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూములను నిర్మిస్తామని హామీలు ఇచ్చి విస్మరించిన ఆ ప్రభుత్వానికి ప్రజలందరూ తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిందని, ఇండ్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అమరచింత మున్సిపాలిటీ లోని దుంపాయికుంట లో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 586, 587 లలో 1997లో అప్పటి ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి, ఇండ్ల పట్టాల పొజిషన్లు చూపించలేదని ఆయన ఆందోళన చెందారు. అప్పటినుంచి నేటి వరకు ప్రభుత్వ అధికారులు లబ్ధిదారులకు ఇంటి హద్దులను చూయించకుండా నిర్లక్ష్యం చేశారని ఆయన విచారం వ్యక్తం చేశారు. లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాల పొజిషన్లు చూపించి ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులచే పెద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి. జబ్బార్, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి జిఎస్. గోపి, ఆత్మకూరు మండల కార్యదర్శి ఎస్. రాజు, మండల నాయకులు అజయ్, బుచ్చన్న, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక




**గండీడ్ మేజర్ న్యూస్:** టీఎస్ యుటిఎఫ్ గండీడ్ మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గండీడ్‌లో జరిగిన మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా గంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బోరు కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా సుజాత, టి.శ్రీనివాసులు, ట్రెజరర్ జనార్ధన్, కార్యదర్శులుగా గోవింద్, లావుడ్యా సేవియా, శ్రీవాణి, సత్యయ్య,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా వెంకటయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్,మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు ఎస్. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ల పట్టివేత..కేసు నమోదు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు టిప్పంను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు. మహబూబ్ నగర్‌కు చెందిన ఐదు టిప్పర్లు నారాయణపేట జిల్లా మాగనూరు మండలం నుంచి అక్రమంగా ఇసుకను నింపుకొని తరలిస్తుండగా బండర్ పల్లి వద్ద స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక టిప్పర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కేంద్ర స్థానమైన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ టీఎన్జీవోస్,టీజేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్నం. శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీజేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, టీఎన్జీవోస్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, కార్యదర్శి చంద్రనాయక్ మాట్లాడుతూ కరువు కాటకాలు, వలసలు,ఆకలి చావులు అన్నదాతల ఆత్మహత్యలను జిల్లాను వేధించాయని తెలిపారు. వలసవాదుల పాలనలో కృష్ణ,బీమా, దుందిభీ నదులు జిల్లాలో ప్రవహిస్తున్న వెనుకబాటుకు గురి చేశారని, నాటి పాలకుల విధానాన్ని ఎండ గట్టడం లో జిల్లా పేరు పొందిందన్నారు.ఉద్యమంలో ఎంతోమంది ముందు బాగాన నిలిచి పోరాటం చేసిన చరిత్రకు ఆనవాలుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లాలో ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు మాదిరిగానే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. వినటి పత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ ఉద్యమకారులు అనిఫ్ అహ్మద్,సాయిలు గౌడు, రాములు యాదవ్, రమేష్ గౌడ్, బాలకిషన్, సాజిదా సికిందర్, బ్యాగరి వెంకటస్వామి, రాయి కంటి రాందాస్,రాజసింహుడు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాజేంద్రప్రసాద్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీ రంగాపూర్ మండల కేంద్రంకు చెందిన అటెండర్ గొల్ల ఆడేం అయ్యన్న అనారోగ్యంతో గురువారం మధ్యాహ్నం 01:00 గంట సమయంలో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వ తరపున అండగా ఉంటామని మండల కాంగ్రెస్ నాయకులు ద్వారా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు బి. కుమ్మరి గోవిందు, మండల ఉపాధ్యక్షులు విష్ణు ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శటమోని రామచంద్రి, రైతు కమిటీ అధ్యక్షుడు పి. రాముడు,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ వైస్ ప్రసిడెంట్ రామరాజు, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం గంగాధర్,రవి, బహుజన రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటంతోనే ముదిరాజ్‌లకు న్యాయం

- బీసీడి నుండి ఏ లో చేరిస్తేనే ముదిరాజులకు మేలు - మార్కెట్లో వసతుల కల్పనకు కృషి చేస్తా
- తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ పెద్ద విజయ్కుమార్






**పాలమూరు మేజర్ న్యూస్:** తర తారల నుండి ముదిరాజుల అణిచి వేత కొనసాగడం బాధాకరమని విద్యా ,ఉద్యోగాలు, రాజకీయ, నామినేటెడ్ పదవులు ముది రాజ్ లకు దక్క కుండా పోతున్నాయని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పెద్ద విజయ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీసీడీ నుండి బీసీఏలో చేర్చిన ప్పుడే మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో తండ్రి వారసత్వం తో మొదటి నుండి కాంగ్రెస్ ను వీడకుండా కొనసాగుతున్నట్లు తెలిపారు. ముదిరాజ్ యువత, ముదిరాజ్ మహాసభ, తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవా కార్యక్రమాలు, రాజకీయ అనుభవాన్ని సూర్య దినపత్రిక విలేకరితో పంచుకున్నారు. ముదిరాజ్ మహాసభ ద్వారా యువతను చైతన్యం చేశానని వివరించారు.ఎన్నో నిరసన కార్యక్రమాల ఫలితంగా కొకపెట్ లో 5 ఎకరాల లో 5 కోట్ల తో ముదిరాజ్ భవనం సాధించడం గొప్ప విషయమన్నారు. స్వంత ఖర్చులతో పుస్తె మెట్టెలు ఇచ్చి నిరుపేదల పెళ్ళిల్లు,రైతులకు బోరు బావులు వేయించినట్లు తెలిపారు.ఎంపిక చేసిన కొంత మంది వృద్ధులకు పెన్షన్ ఇచ్చామని తెలిపారు. తెలంగాణ సాధన ఉద్యమం లో అరెస్టు లు దాడుల కు బేదారుకుండా ముందు నిలిచి పోరాటం చేశామన్నారు.తమ కృషి పీలితంగానే చేపల బిజీనెస్ కు గాను టీవీ ఎస్, త్రీ వీలర్స్ ఆటో, డీసీఎంలు ఇచ్చారని తెలిపారు. నైపుణ్య పరీక్ష లేకుండా 18 సంవత్సరాల నిండిన వారికి సభ్యత్వం సాధించామన్నారు. ముదిరాజ్‌ల సమస్యల పరిస్కారం కోసం పోరాటం కొనసాగించడం తప్ప మార్గం లేదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి మహా బూబ్ నగర్ జిల్లాలో ఇప్పటి వరకు ముదిరాజ్ లకు నియామక పదవుల్లేవని తీవ్ర నిరాశ చెందారు. ఇప్పటికైనా తమ జాతి బిడ్డకు మంత్రి పదవి ఇవ్వాలన్నారు.బీసీ కార్పొరేషన్‌కు 10 వేల కోట్లు కేటాయించి బీసీలకు న్యాయం చేయాలన్నారు,గ్రామాల్లోని చెరువుల విషయంలో బెస్తలు ఎస్సీ ఎస్టీల మధ్య గొడవలు నివారించి చెరువులపై పూర్తి హక్కులు ముదిరాజ్లకే ఇవ్వాలన్నారు..యువతకు విద్యా, ఉద్యోగావకాశాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌పదవి అవకాశాన్ని విని యోగించుకుని మార్కెట్ యార్డులోసమస్యల పరిస్కారం కోసం పని చేస్తానన్నారు.దడవాయిలు, చాట కూలీలు, హమాలీల కడుపు కొట్టే గుమస్తా దళారీకి అడ్డు కట్టవేస్తామన్నారు. మార్కెట్ కమిటీ పై ఆధారపడే వందలాది మందికి తమ ప్రభుత్వ పెద్దల సహకారంతో న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే యన్నం శ్రీని వాస్ రెడ్డి, మంత్రుల సహకారం తో మార్కెట్ లో వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు

## ఘనంగా ప్రారంభమైన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని బ్రాహ్మణవాడలో గల ఉత్తరాది మఠంలో పంచోపచార పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్తరాది మఠం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలను భాజ భజంత్రీలు, భజనలతొ పల్లకిలో పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయం వద్ద ఉత్సవమూర్తులకు ఆలయ ధర్మకర్త పి. భీమాచార్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు పి. ప్రాణేశాచారి ధ్వజారోహణం చేసి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ గావించారు. అనంతరం స్వామివారికి విశేష పూజలు అర్చన, అభిషేకాలు, అలంకరణ చేశారు. సాయంత్రం స్వామివారికి గజవాహన సేవ నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త పి.భీమాచార్య , మాన్వి రామారావు, ఉత్తరాది మఠం వ్యవస్థాపకులు యోగేష్ చారి, అర్చకులు ప్రాణేశాచారి , శ్యామ్ సుందర్ జోషి, అరవింద చారి,ఆలయ మేనేజర్ శ్యాంసుదరాచారి తో పాటు రాఘవేంద్ర ఆచార్య, వాది రాజు, విజయేంద్ర చారి, కరణం గోవిందరావు, సురేంద్ర చారి, గురు రాజారావు, మటమ్ కిష్టాచారి, అశోక్ గౌడ్, భీమ్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్, శ్రీనివాసులు, మహిళా భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బైబిల్ పుస్తకాలను పంపిణీ చేసిన ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలి : రఘువీర్ యాదవ్

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** క్రిస్మస్ గిఫ్టుల పేరిట బైబిల్ పుస్తకాలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేసిన లింగాల రాజు అనే ఉపాధ్యాయుని వెంటనే సస్పెండ్ చేయలని రఘువీర్ యాదవ్ డిమాండ్. డిసెంబర్ 25న జరగబోతున్న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని రియల్ ఫౌండేషన్ సంస్థ వారి క్రిస్మస్ గిఫ్ట్ లను ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉపాధ్యాయునిగా ఉంటూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆ గిఫ్టుల రూపంలో దాగి ఉన్న బైబిల్ పుస్తకాలను ప్రచారం చేయడం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. ఒక ప్రభుత్వోదిగా ఉంటూ ఇలాంటి బలవంతపు మతమార్పిడులకు మొదటి మెట్టుగా ఉపయోగపడుతున్న బైబిల్ పుస్తకాల పంపిణీ చేపట్టిన, క్రైస్తవ మత ప్రచారాన్ని బహిరంగంగా ప్రభుత్వ విద్యాలయంలో అనుమతించిన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లంపేట మండలం నారాయణపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు లింగాల రాజును వెంటనే సస్పెండ్ చేసి ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో మరెక్కడా కూడా ప్రభుత్వ పాఠశాలలో గాని ప్రభుత్వ కార్యాలయంలో కానీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. పాఠశాలలో పంపిణీ అడ్డుకున్న ఘటన రాష్ట్రంలో హైందవ చైతన్యానికి గుర్తుగా మారుతుందని. ఇలాంటి ముందు ముందు కూడా ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఆ ఉపాధ్యాయులతో పాటు ఈ అక్రమానికి పాల్పడిన కారణభూతులైన వారిని అందరి పైన తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము.

## అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలి : ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బిజెపి ధర్నా




**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు నంబి రాజు కురువ రమేష్ లు మాట్లాడుతూ%ౌ% మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గత 40 రోజుల నుండి 108,102 అంబులెన్సులు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వారు తెలిపారు.ప్రమాదవశాత్తు ఎవరికైనా ఏదైనా ప్రమాదం జరిగితే మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను జిల్లా కేంద్రాలకు తరలించడానికి ఎన్నో వ్యయప్రయాసలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 108 104 అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని ఎన్నిమార్లు ఉన్నత అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీంతో స్పందించిన డాక్టర్ శిరీష ఉన్నత అధికారులతో మాట్లాడి అంబులెన్స్ లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దాసరి చంద్రుడు, ఎర్ర వెంకటన్న, వెంకటేశ్వర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, నరేందర్ జి నాగన్న, హనుమంతు, ఎల్. రవి,వెంకటేష్,మాసన్న,శంకర్, బోయ చంద్రన్న, గొల్ల శ్రీనివాసులు,ఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై జగన్ మోహన్‌కు సన్మానం



**చిన్నంబావి మేజర్‌న్యూస్:** చిన్నంబావి స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్సై జగన్ మోహన్ కు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైతో వారు మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో సహకరిస్తామని ప్రజా సమస్యలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని మాజీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎస్సై కి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్, చిన్నంబావి మండల వాల్మీకిసంగం అధ్యక్షుడు గుజ్జుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు జుర్రు పరుశురాముడు,శివ,రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన ఎరుకలి మన్యం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం కింద ?2,000 నగదును అందజేశారు ఆ కుటుంబాన్ని ఓదార్చి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ శివకుమార్ మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి గౌస్ మాసయ్య రాజు మునేష్ అచ్యుత్ శివయ్య తదితరులున్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి
## - రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



**పాలమూరు మేజర్ న్యూస్:** అన్ని రంగాల్లో వెనుకబాటు గురవుతున్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సురవరం వెంకటరామిరెడ్డి భవన్లో జరిగిన రజక వృత్తిదారుల సమాఖ్య ముఖ్య నాయకుల సమావేశం హాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రజకులు కేవలం రజక వృత్తుల కే పరిమితం అవుతున్నారని, రాజకీయ, ఆర్థిక సామాజిక, విద్యా ఉద్యోగాల్లో వెనకపాటు నెట్టివేయబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రజకులను ఎస్సి జాబితాలో చేర్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ మాట్లాడుతూ రజక సమస్యల పరిష్కారం కోసం సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. అనంతరం రజక సంఘం నూతన కన్వీనింగ్ కమిటీ కన్వీనర్‌గా ఎస్,మనోహర్ కో-కన్వీనర్‌గా లింగం గారి పెంటయ్య, సి. పూజిత కమిటీ సభ్యులుగా అనిత, శ్రీనివాసులు ను ఎన్నుకున్నారు.

## బైకు బోల్తా వ్యక్తి మృతి కేసు నమోదు -ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒక వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరు గాయపడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాలు ప్రకారం హైదరాబాదులోని బడంగ్ పేటలో ఉంటున్న ముగ్గురు స్నేహితులు గురువారం రాత్రి తెలకపల్లి మండలం గోలగుండం గ్రామానికి చెందిన చింతకుంట్ల ఆంజనేయులు తమ్ముని పుట్టినరోజు వేడుకలకు చింతకుంట్ల ఆంజనేయులు, క్యాసనపల్లి ప్రభుదేవా, అఖిల్ అనే ముగ్గురు స్నేహితులు కలిసి టీజీ 09 ఎ టి ఆర్ 4 0 3 2 ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి మూలమలుపు వద్ద అదుపుతప్పి చెట్టు గుద్దుకొని బైక్ నడుపుతున్న ప్రభుదేవా(18) అక్కడికక్కడే మృతి చెందగా తెలకపల్లి మండలం గోలగుండం గ్రామానికి చెందిన ఆంజనేయులు, అఖిల్ లకు గాయాలు అయినట్లు ఎస్సై తెలిపారు. మృతుని తండ్రి చిన్న గురువయ్య శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి నరేష్ తెలిపారు.

## ఘనంగా బావర్చి రెస్టారెంట్ 13వ వార్షికోత్సవ వేడుకలు
## మమల్ని 13సంవత్సరాలు నడిపించిన కస్టమర్ దేవుళ్ళకు అభినందనలు : బత్తుల మహేష్ యాదవ్



**మదనాపురం, మేజర్ న్యూస్:** మధునాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన బత్తుల మహేష్ యాదవ్ కొత్తకోటలో హైవే బావర్చి స్థాపించి నేటికీ 13 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రెస్టారెంట్ స్టాఫ్ తో కలిసి కేక్ కట్ చేశారు.సుచికి శుభ్రతకు మారు పేరు బావర్చి రెస్టారెంట్ 13వ వార్షికోత్సవ సందర్భంగా భోజన ప్రియులకు 200 బిర్యానీ కేవలం 100 రూపాయలకు ప్రకటించడంతో చుట్టుప్రక్కల జనాలు కిక్కిరిసిపోయారు. 1500 బిర్యానీ లు అనుకుంటే అనుకున్న దానికంటే ఎక్కువ బిర్యానీ లు సేల్స్ కావడం వలన సాయంత్రం 5గంటల వరకు ముసివేయడం జరిగింది. యాజమాన్యం మహేష్ యాదవ్ మాట్లాడుతూ మమ్మల్ని సంవత్సరాలు దీవించిన కస్టమర్ దేవుళ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్ని కృష్ణయ్య పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** కోనేరు గ్రామానికి చెందిన మాజీ ఆలయ చైర్మన్ చిన్ని కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకున్న వెంటనే కర్నూల్ లోని అమిత్ హాస్పటల్ నందు వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగినది . ఆరోగ్యానికి బాగా చూసుకోవాలని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు వి ఆర్ ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## భారత ఖ్యాతిని గగనానికి చేర్చిన గుకేష్
## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత విజయం సాధించి క్రీడల్లో అత్యంత పిన్న వయస్కుడైన ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన డి గుకేష్ భారత జాతిని గగనానికి చేర్చాడని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ప్రకటనలో పేర్కొన్నారు. చెస్‌లో ప్రపంచ విజేతగా నిలిచిన గుకేశ్ కు అభినందనలు తెలిపారు. ఈ విజయం మన దేశానికి ఎనలేని గర్వం అని,మీ దృఢ సంకల్పం, ప్రతిభ యువతను క్రీడలను కొనసాగించడానికి, దేశానికి కీర్తిని తీసుకురావడానికి స్ఫూర్తినిస్తుందనీ అన్నారు. గుకేష్ ను యువత ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించి దేశ కీర్తిని పెంచాలని కోరారు.

## పీయూ పరిసర ప్రాంతాలలో శీతకాల శిబిరం
## నిర్వహించండి - రిజిస్ట్రార్ ప్రొ చెన్నప్ప

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ లో పరిపాలన భవన్లో ఎన్ ఎస్ ఎస్ 2వ యూనిట్ ,యూనిట్ 9 ప్రోగ్రాం అధికారుల తో రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప సమావేశం నిర్వహించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ, జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులలో సేవా దృక్పథాన్ని పెంపొందించాలని,కన్వెన్షన్ పరిసర ప్రాంతాలలో డిసెంబర్ 17 నుండి 23 వరకు శీతకాల ప్రత్యేక శిబిరం నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశం లో ఎన్ ఎస్ ఎస్ సెల్ సమన్వయకర్త డా ప్రవీణ ,ప్రోగ్రాం అధికారులు డా అర్జున్ కుమార్, డా వెంకట రాఘవేంద్ర పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల అర్హుల సర్వే



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను మండలంలో చురుకుగా కొనసాగుతుంది. నిన్న శుక్రవారం కాకర్లపహాడ్, దాయపంతులపల్లి, గ్రామలలో జరిగిన సర్వేకు,డిప్యూటీ ఈఈ హౌసింగ్ నరసింహ,ఎంపీడీవో జయరాం నాయక్ లు పాల్గొని సర్వే విధానాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమలో కాకర్లపహాడ్ పంచాయతీ కార్యదర్శి శ్రీలత, దాయపంతుల పల్లి పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ,ఆ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయండి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** 14న జడ్చర్ల లో జరిగే జిల్లా మహాసభలనుజయప్రదం చేయాలని దేవరకద్ర మండల అధ్యక్షులు శంకర్ ప్రధాన కార్యదర్శి డి కృష్ణ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా శాఖ మహాసభలను డిసెంబర్ 14న జడ్చర్ల పట్టణంలోని మండల పరిషత్ మీటింగ్ హాలులో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు . ఈ మహాసభలను పురస్కరించుకొని శనివారం ఉదయం భారత రాజ్యాంగం-విద్య-సవాళ్లు అనే అంశంపై విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని ముఖ్యవక్తగా ప్రముఖవిశ్లేషకులు మిరియం వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ , టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య గారు, రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు వీరు వెల్లడించారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.
## మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో బొందల అలివేల ఆకస్మాతుగా మృతి చెందారు. మృతి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, గ్రామ నాయకుల ద్వారా మృతురాలి కూతురు శిరీష కు 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మృతురాలి కుటుంబానికి అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ ఛైర్మన్ కొమ్మగోని రవిగౌడ్, నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండబీరయ్య, డొక్కా జంగయ్య, డొక్కా బాల్ రాజ్, డొక్కా రమేష్, డొక్కా బాలస్వామి,గుమ్మకొండ వెంకటయ్య, గుమ్మకొండ ఎట్టయ్య, పెరుమాల్ల ఆంజనేయులు, తోటపల్లి నర్సింహ,డొక్కా శ్రీశైలం, గణేష్, మహేష్, మొక్తాల రాములు తదితరులు ఉన్నారు.

## మధ్యాహన్న భోజనంలో నాణ్యత పాటించాలి..



**కోస్గి మేజర్ న్యూస్:** విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గుండు మాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆదర్శ పాఠశాలలను ఆమె తనిఖీ చేశారు. కలెక్టర్ వంటగదులను, స్టాక్ రూమ్, మరుగుదొడ్లు ,భోజన హాల్ ,పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంట సరుకులు, కూరగాయలలో నాణ్యతగా ప్రమాణాలు పాటించాలని భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. మధ్యాహ్న భోజనం సమయాను కూలంగా విద్యార్థులకు వండి పెట్టాలని అన్నారు. వంట ఏజెన్సీ వారు వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకొని పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టరు తనిఖీ చేశారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏటీఎం ను ధ్వంసం చేసిన వ్యక్తి రిమాండ్ కు తరలింపు
## -సిఐ శివ శంకర్



**నారాయణపేటబీ టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని కెబిఎస్ బ్యాంకు పక్కన గల కేబీఎస్ ఏటీఎంలో గుర్తు తెలియని వ్యక్తి గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఏటీఎంలోకి చొరబడి ఏటీఎం ధ్వంసం చేసి అందులో ఉన్న డబ్బులు దొంగతనం చేయడానికి ప్రయత్నం చేసినాడు కానీ డబ్బులు ఏమి పోలేదు అని కేబిఎస్ బ్యాంక్ మేనేజర్ అయిన పి. బాల వెంకటన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన నారాయణపేట టౌన్ పోలీసులు కేవలం రెండు గంటల్లోనే అట్టి దొంగతనం కు పాల్పడిన నారాయణపేట కురువగేరికి చెందిన తోళ్ల మల్లేష్ (40) అనే వ్యక్తిని పట్టుకొని అట్టి ఏటీఎం ను ధ్వంసం చేసి డబ్బులు దొంగిలించ ప్రయత్నించడానికి ఉపయోగించిన ఒక కొడవల్ని అతని వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది కేవలం రెండు గంటల్లోనే ఇట్టి కేసు చేదించి నిందితుని పట్టుకున్న నారాయణపేట టౌన్ పోలీసులను ఎస్ఐ వెంకటేశ్వర్లును, ఎస్ఐ2 కృష్ణ దేవ్, రాము, ఆంజనేయులు, లింగ మూర్తి లను నారాయణపేట సీఐ శివశంకర్ అభినందించడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ



**అలంపూర్ మేజర్ న్యూస్:** రాజోలు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్న కొంతమందికి ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి, రాజోలి మండల కేంద్రంలోని సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రాజోలి మండల కేంద్రానికి చెందిన రామచంద్రారెడ్డి 55,500 చెక్కును, అలాగే సుందర్రాజు కు 16,500 చెక్కును, శాంతమ్మకు 27 వేల రూపాయల చెక్కును, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అమలు నోచుకోని బంజారా సేవలల్ భవనం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హయాంలో సేవాలాల్ బంజారా భవన్ 1.20కోట్లు మంజూరు చేశారు అట్టి భవన్ ను జులై 14,2023 నాడు శంకుస్థాపన చేశారు ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేడం లేదని కనీసం ప్రస్తుత ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారు వెంటనే స్పందించి అట్టి భవనం పనుల ప్రారంభించాలని గిరిజనులను ఎందుకు అంత చిన్న చూపు చూస్తున్నారాని కిష్ట్యా నాయక్ నారాయణపేట జిల్లా ఎస్సి ఎస్టీ సెల్ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు,గిరిజన జిల్లా నాయకులు కోరుతున్నారు భవనం స్థలంలో కంప చెట్లు మొలిచాయి ఆ భవనం గురించి ఆలోచించడం లేదన్నారు.

## ఇందిరమ్మ యాప్‌లో లబ్ధిదారుల నమోదు

### - పంచాయతీ కార్యదర్శి సంతోష్



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను ఇంటింటికి వెళ్లి గ్రామ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు నమోదు ప్రక్రియను చేపడుతున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ని తొమ్మిదవ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో లబ్ధిదారులు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తు ఆధారంగా ఇండ్లు లేని, అద్దె ఇంట్లో ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారిని ఇందిరమ్మ ఇండ్లయాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఎస్ వెంకటేష్, ఎస్ శేఖర్, ఎండి గౌస్, కుండ గోకరి స్వప్న, కురువ జయమ్మ కారోబార్, జి ,ప్రసన్న కుమార్, ఉన్నారు.

# మక్తల్ రెవెన్యూ డివిజన్ చేయాలని అఖిలపక్ష సమావేశం

### - మక్తల్‌ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఉద్యమంలో నేను ముందుంటా - ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్‌ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు ఉద్యమంలో నేను ముందుం టానని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నెహ్రూగంజ్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి హాజరారయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ పట్టణ పరిసర ప్రాంతాలో రాజకీయంగా,ఆర్థికంగా, వ్యవసాయ వనరుల కలిగిన ప్రాంతం. 7 మండలాలు కలిగిన నియోజకవర్గ కేంద్రం. రైల్వే స్టేషను, రవాణా సౌకర్యాలకు అనుకూలంగా ఉన్న కేంద్రం.ఈ మధ్యకాలంలోనే కోర్టు, ఫైర్ స్టేషన్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ రావడం జరిగిందని తెలిపారు. కృష్ణ మండల పరిధిలో రైల్వే జంక్షన్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రాంతం మన మక్తల్ నియోజకవర్గం లో ఉన్నవి. సంగంబండ రిజర్వాయర్ ద్వారా నీటి వనరులు కలిగినటువంటి నియోజకవర్గం. 16 లిఫ్టులు కలిగిన ప్రాంతం. మునిసిపాలిటీ కేంద్రంగా కూడా ఉన్నది. మాగనూరు మక్తల్ పరిసర ప్రాంతాలలో ఇటుక బట్టీల ఫ్యాక్టరీలు అనేకంగా వెలసి ఉన్నాయి. వ్యాపార కేంద్రంగా కూడా దినదిన అభివృద్ధి చెందుతున్నది. ఇన్ని రకాల అర్హత కలిగినటువంటి మక్తల్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అని జిల్లాల విభజన సందర్భంగా మక్తల్ జిల్లా కేంద్రంగా ప్రకటించాలని వాని వినిపించారు. కానీ నెరవేరలేదు. అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని ఉద్యమ నిర్మాణం చేయాల్సిన బాధ్యత ఉందని భావిస్తున్నాము. మక్తల్ రెవెన్యూ డివిజన్ సాధించకపోతే శాసనసభ్యులుగా గెలిచి కూడా లాభం లేదని అన్నారు. అఖిలపక్షం రెవిన్యూ డివిజన్ సాధన కోసం ఏ కార్యక్రమం తీసుకున్న నేను ముందుంటా అని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ప్రకటించడానికి సుముఖంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి అఖిలపక్షాన్ని తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, బోయ రవి, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశి రెడ్డి, చిన్న అనుమంతు, రాజేష్ గౌడ్, బిజెపి నాయకులు బలరాం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం కృష్ణ జిల్లా నాయకులు ఏ సలీం, బీఎస్పీ నాయకులు సురేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలతో సమస్యలకు పరిష్కారం

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి - విద్యార్థుల కృషిని అభినందించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు చాలా అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా విద్యాలయంలో జరుగుతున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ప్రదర్శించిన ప్రయోగాలను నిశితంగా పరిశీలించడంతోపాటు ప్రయోగాల ప్రాధాన్యతను అడిగి తెలుసుకున్నారు. అనేక సమస్యలకు చక్కని విద్యార్థులు చూపించగలిగారని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు తనను అమితంగా ఆకర్షించాయని పరిసరాల్లో ఉత్పన్నమయ్యే పలు సమస్యలకు నూతన ఆవిష్కరణల ద్వారా పరిష్కారాన్ని చూపించడం ప్రశంసనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రకృతి విపత్తుల్లో సెన్సార్ ల ద్వారా అప్రమత్తమయ్యే ప్రయోగాలు అగ్ని ప్రమాదాల నివారణ శుద్ధమైన నీటిని అందించడానికి పరిష్కార మార్గాలు వర్మి కంపోస్టు తయారీ వంటి పలు ప్రయోగాలు ఎంతో ఉపయుక్తమని కలెక్టర్ అన్నారు. రైతులకు ఉపయోగపడే ఆవిష్కరణలు కూడా వైజ్ఞానిక ప్రదర్శనలో ఏర్పాటు చేశారని వాటి వల్ల రైతులకు ఎంత మేలు జరుగుతుందని కలెక్టర్ అన్నారు. చిన్నపిల్లల్లోనే ఆలోచనలు ఎక్కువగా ఉంటాయని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ అన్నారు. పాఠశాల స్థాయిలో ప్రయోగాత్మక బోధనలకు శ్రీకారం చుట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఇంతవరకే గుర్తింపు పొందారని వారి ప్రేరణతో మరింత మంది విద్యార్థులు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, సైన్స్ అధికారి శ్రీనివాసులు, సీఎంఓ బాలు యాదవ్, ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, విద్యాశాఖ పర్యవేక్షకులు శంభుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యం పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలి - కీ నోట్ స్పీకర్ డా నీతషా

**మహబూబ్‌నగర్ పీయు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో కృష్ణవేణి మహిళా వసతి గృహంలో శుక్రవారం మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ నితేషా మాట్లాడుతూ ,మహిళలు ఆరోగ్యం మరియు పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని, జీవన శైలి సక్రమంగా ఉండాలని, హార్మోన్ల అసమతుల్యత మూలంగా రుతు చక్రం, పీసిఓడీ సమస్యలు వస్తాయని, క్రమం తప్పకుండా వ్యాయమము వాకింగ్ ద్వారా, ప్రోటీన్ సహిత హారపదార్థాల ద్వారా మహిళలు ఆరోగ్యంగా ఉండవచ్చునని అన్నారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ డాక్టర్ సంధ్యారాణి ,వార్డెన్లు మాధురి మోహన్ ,కల్పన , డా పుష్పలత ,కేర్ టేకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి వస్తాయి

### - కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

### - కొల్లూరు మండలం ఏర్పాటుకు కృషి చేస్తాను - ప్రతి తండాకు బీటీ రోడ్డును మంజూరు చేస్తాం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** నిన్న శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన"కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్"చెక్కులకు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరై 67మంది లబ్ధిదారులకు'కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్'చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి సంవత్సరం ఇండ్లు లేని పేదలకు నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పరదర్శకంగా జరుగుతుందని,నిజమైన పేదలకే ఇళ్లు వస్తాయని,కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని,రాష్ట్రంలోని పేద వర్గాలకు చెందినవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని,మండలంలో గల పెద్ద చెరువుల మరమ్మత్తులు,లోకిరేవు, నవాబుపేట్ చెరువులను మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తామని,చెరువుల ద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని,రైతులకు ఇంకా రుణమాఫీ కానీ వారికి ప్రభుత్వం సంక్రాంతి లోపు రుణమాఫీ అవుతుందని, రైతుభరోసా పథకంతో ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని,ౖంతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, కొల్లూరు మండలం కానున్న నేపథ్యంలో ఆగ్రామంలో 132 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేశామని, దీనివల్ల కొల్లూరు చుట్టుపక్కల గ్రామాలకు కరెంటు కొరత ఉండదని ,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ,ప్రతి తండాకు బీటీ రోడ్లు వేస్తామని అన్నారు .ఈ కార్యక్రమానికి మండల ఏఎంసి చైర్మన్ హరలింగం,మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు కొల్లూరు వాసు యాదవ్,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,రాష్ట్రం మత్స్యశాఖ సెక్రెటరీ కోట్ల రాజేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహినోద్దీన్,పర్వతాపూర్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ చంద్,మండల యువత అధ్యక్షులు నీలకంఠ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేపల్లి వెంకటేష్ గౌడ్,కారుకొండ భూపాల్ రెడ్డి,కొల్లూరు ఖాజా,రాజశేఖర్,నీల్యా నాయక్ పోమల నరేష్,శ్రీనివాస్ యాదవ్,రమేష్ గౌడ్,అంజన్ యాదవ్,కొల్లి నరసింహులు,శిర్ప సత్యం,ఆనంద్,భాస్కర్ నాయక్,మంగేష్ నాయక్,మణికంఠ,ప్రభుత్వ అధికారులు,లబ్ధిదారుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757